ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
ఆదివారం 17 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

ప్రధాని మోదీకి
# అత్యున్నత పురస్కారం

**అప్పుడెప్పుడో క్వీన్ ఎలిజబెత్ కు .. మరలా ఇప్పుడు**



ప్రపంచం : ప్రధాని నరేంద్ర మోదీ కి నైజీరియా ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. 'ది ఆర్డర్ ఆఫ్ ది నైజర్' గ్రాండ్ కమాండర్‌ను ఆయనకు ఇవ్వనుంది. 1969లో క్వీన్ ఎలిజబెత్ కు నైజీరియా ఈ అవార్డును ప్రదానం చేసింది. అనంతరం ఈ గౌరవాన్ని అందుకున్న విదేశీ ప్రముఖుడిగా మోదీకి స్థానం దక్కింది. విదేశాల్లో మోదీ అందుకున్న అత్యున్నత అంత ర్జాతీయ అవార్డుల్లో ఇది 17వ పురస్కారం. నైజీరియాలోని అబుజా చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఫెడరల్ క్యాపిటల్ టెరిటరీ మంత్రి నైసోమ్ ఎజెన్‌వో సాదరంగా స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు. దేశాధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు మూడు దేశాల పర్యటనలో భాంగా ప్రధాని ఆదివారం నైజీరియా చేరుకున్నారు. ఇందులో భాగంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చిస్తారు. తర్వాత జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తారు. అక్కడ వివిధ సభ్య దేశాధినేతలతో భేటీ కానున్నారు.

# తెలంగాణలో బీజేపీ పొలిటికల్ గేమ్

మహారాష్ట్ర ఎన్నికల కోసమే ..

**బీజేపీ బస్తీ నిద్రపై మంత్రి శ్రీధర్ బాబు కామెంట్లు**

హైదరాబాద్ : మహారాష్ట్ర ఎన్నికల కోసమే బీజేపీ పొలిటికల్ గేమ్ ఆడుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేశారు. ఎన్నికల నేపథ్యంలోనే ఆ పార్టీ నేతలు బస్తీ నిద్ర చేశారన్నారు. రియల్ ఎస్టేట్ కోసమే మూసీ ప్రక్షాళన అంటూ చేస్తున్న కామెంట్స్ ను ఖండించారు. మేనిఫెస్టోలోని అంశం ఒకదాని తర్వాత ఒకటి ఆచరణలో పెడుతున్నామని కనబడటం లేదా ? అని ప్రశ్నించారు. మేం ఏం చేస్తున్నాం ఏం చేయడం లేదో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఒకటా రెండా... అని నిర్ణయించేది ప్రజానీకం, బీజేపీ కాదన్నారు. రేవంత్ రెడ్డి రెండు సార్లు ఉండాలా? కాంగ్రెస్ పార్టీ రెండు లేక మూడు సార్లు ఉండాలా? అనేది చెప్పేది బీజేపీ కాదని ప్రజలన్నారు. వారే ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు అన్నారు.



# రాష్ట్రంలో ఇద్దరు సీఎంలు

## ఒకరు రేవంత్.. మరొకరు కేటీఆర్

**మాజీ మంత్రి నటనను చూసి జనం నవ్వుతున్నారు**
**ధరణిలో బీఆర్ఎస్ నేతల అరెస్టు ఏది?**
**దీపావళి ముందు బాంబులు పేలుతాయన్నారు? ఏవి?**
**ఫార్ములా ఈలో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపణ**
**బీజేపీని అడ్డుకోవడానికే ఆ రెండు పార్టీల డ్రామాలు**
**కేంద్రమంత్రి బండి సంజయ్**



సంగారెడ్డి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అమాయకంగా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టులు చేస్తామన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ హైకమాండ్‌ను కలవగానే కాళేశ్వరం కుంభకోణం ఎటు పోయిందో అని ఎద్దేవా చేశారు.

సంక్రాంతి కూడా రాబోతుంది...

"కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? ధరణిలో కారు పార్టీ నేతలను అరెస్టు చేస్తామన్నారు. దీపావళి ముందు బాంబులు పేలుతాయన్నారు.. సంక్రాంతి కూడా రాబోతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్లు కలిసి నాటకాలు చేస్తున్నాయి. తెలంగాణలో ఇద్దరు సీఎంలు ఉన్నారు.. ఒకరు రేవంత్ రెడ్డి .. మరొకరు కేటీఆర్ అని అన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌లో కుంభకోణం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. బీజేపీని అడ్డుకోవడానికి ఆ రెండు పార్టీలు డ్రామాలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ విధ్వంసకర పార్టీ.. దాన్ని నిషేధించాలి. అలాంటి పార్టీ నేతలను నియంత్రించాల్సిన బాధ్యత సీఎందే. ఆయన అసమర్థత వల్లే గులాబీనేతలు ఇలా వ్యవహరిస్తున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నటి కస్తూరికి రిమాండ్

**29వ తేదీ వరకు ..**
**సెంట్రల్ జైలుకు తరలింపు**



చెన్నై : నటి కస్తూరికి ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రముఖ సినీ నటి కస్తూరి ని చెన్నై పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోర్టు ఈ నెల 29 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ ఫుళల్ సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. అంతకుముందు ముందస్తు బెయిల్ కోసం కస్తూరి దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేయడంతో ఆమెను అరెస్టు చేసేందుకు తమిళనాడు పోలీసులు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. అయితే చెన్నైలోని ఆమె ఇంటికి తాళం వేసి ఉండటం, ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో తమిళనాడు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

# మూసీ డ్రైనేజీ ఎలా ఆపుతారు?

**కృష్ణ, గోదావరి నీరు రావాలి**
**ప్రాజెక్టు పూర్తి చేయాలంటే పేదల ఇళ్లు నేలమట్టం చేయాల్సిన పరిస్థితి?**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్ : పేదల ఇళ్లు కూల్చి మంచిపేరు తెచ్చుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ముందు మూసీలో కలుస్తున్న డ్రైనేజీని ఎలా ఆపుతారో చూడాలన్నారు. కృష్ణా గోదావరి నీటిని ఎలా తెస్తారో చెప్పాలన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇంకో మాట అంటున్నారు.. మీరు మూసీకి వ్యతిరేకమా? మూసీని ప్రక్షాళన చేయొద్దా? అని అడుగుతున్నారని, తాను ప్రాక్టికల్ గా ముఖ్యమంత్రికి విన్నవిస్తున్నా.. మీరు అనుకుంటున్నట్లు ప్రాజెక్టు పూర్తి చేయాలంటే వేలాది మంది పేదల ఇళ్లు నేలమట్టం చేయాల్సి ఉంటుందన్నారు. పేదలకు నిల్వ నీడలేకుండా చేయాల్సిన పరిస్థితి ఈ ప్రాజెక్టు వల్ల వస్తుందని అన్నారు. రూ. 1.50 వేల కోట్లు కావాలంటున్నారు రిజర్వు బ్యాంక్ ఇస్తుందా? అమెరికా, లండన్ నుంచి వస్తుందా? అనేది ఏరకంగా ప్లాన్ చేసుకున్నారో అభ్యంతరం లేదన్నారు. కృష్ణ.. గోదావరి నీరు రావాలన్నారు.

## మూసీ ప్రాజెక్టు ఆపేందుకు కుట్ర

**ఫొటోషూట్ కోసమే కిషన్ రెడ్డి మూసీ నిద్ర**
**నేను వస్తా మూసీ వద్ద 3 నెలలు బస చేద్దాం**
**లగచర్ల కేసులో కేటీఆర్ .. డైవర్ట్ కు కేంద్రమంత్రి యత్నం?**
**బీజేపీ, బీఆర్ఎస్‌పై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఆగ్రహం**



హైదరాబాద్ : మూసీ ప్రాజెక్ట్ ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. ఫొటోషూట్ కోసమే కిషన్‌రెడ్డి మూసీ నిద్ర చేశారని విమర్శలు చేశారు. నేను వస్తా.. కలిసి మూసీ దగ్గర 3 నెలలు బస చేద్దాం అన్నారు. లగచర్ల కేసులో కేటీఆర్ ఉన్నారు కాబట్టే.. డైవర్ట్ చేయడానికి కిషన్‌రెడ్డి యత్నం చేస్తున్నారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం అని స్పష్టం చేశారు. మహేష్‌కుమార్‌గౌడ్.